

# సెక్యూరిటీ గార్డులకు అండగా ఉంటాం

## రాష్ట్ర కమిటీ బాధ్యుల సన్మాన కార్యక్రమంలో తాడేపల్లి కిరణ్, రుద్రాక్షి మల్లేశం



**వనం నాగయ్య, కెరటం న్యూస్**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని వ్యవసాయ మార్కెట్లలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులకు అండగా ఉంటామని ఉమ్మడి ఖమ్మం జిల్లా మార్కెట్ ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షులు తాడేపల్లి కిరణ్, ఖమ్మం ఏఎంసీ ఉన్నత శ్రేణి కార్యదర్శి రుద్రాక్షి మల్లేశం అన్నారు. వ్యవసాయ మార్కెట్ సెక్యూటిరీ గార్డ్స్ అసోసియేషన్ (సీఐటీయూ అనుబంధం) రాష్ట్ర కమిటీకి ఉమ్మడి ఖమ్మం జిల్లానుండి ఎన్నికైన ఐదుగురు బాధ్యులకు గురువారం రాత్రి ఖమ్మం పత్తి మార్కెట్ ప్రాంగణంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కిరణ్‌కుమార్, మల్లేశం మాట్లాడుతూ మార్కెట్ల అభివృద్ధిలో సెక్యూరిటీ గార్డుల పాత్ర కూడా కీలకమేనని అన్నారు. అనేక ఏండ్లుగా సెక్యూరిటీ గార్డులుగా పనిచేస్తూ ఆరుగాలం కష్టపడి మార్కెట్‌కు తీసుకొచ్చిన రైతుల పంటలను కంటికి రెప్పలా కాపాడటంలో సెక్యూరిటీ ఆర్డుల పాత్ర కీలకమైందన్నారు. ఆర్థికంగా ఎదగాలనీ, ప్రభుత్వ పరంగా సెక్యూరిటీ గార్డులకు అందాల్సిన సంక్షేమం గురించి తమ వంతుగా కృషిచేస్తామన్నారు. టీఎన్జీఓస్ యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హసన్, కార్యదర్శి సాగర్, రాష్ట్ర బాధ్యులు నందగిరి శ్రీను సహకారంతో సెక్యూరిటీ గార్డుల సంక్షేమం కోసం కృషిచేస్తామని తాడేపల్లి కిరణ్ హామీ ఇచ్చారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా మార్కెట్ ఉద్యోగుల కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించేందుకు తన వంతుగా కృషిచేస్తూ పూర్తి సహకారం అందిస్తున్న ఖమ్మం ఏఎంసీ ఉన్నతశ్రేణి కార్యదర్శి రుద్రాక్షి మల్లేశం కు కృతజ్ఞతలు తెలుపుతున్నామనీ, భవిష్యత్తులోనూ ఇలాంటి సహకారం అందించి అండగా నిలవాలని ఉన్నతశ్రేణి కార్యదర్శిని కోరారు. అనంతరం రాష్ట్ర కమిటీకి ఎన్నికైన సారిక రాము(వర్కింగ్ ప్రెసిడెంట్), ముస్తాక్ హుస్సేన్, కే.ఏడుకొండలు, జే.పాండు రంగారావు, రమేష్ లకు శాలువాలు, పూలదండలతో ఘనంగా సన్మానించారు. ఖమ్మం ఉమ్మడి జిల్లాలోని మార్కెట్ల అభివృద్ధికి మీ వంతుగా కృషిచేయాలని సెక్యూరిటీ గార్డులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీఓస్ మార్కెట్ ఉద్యోగుల అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎన్.రాజేంద్రప్రసాద్, జిల్లా మహిళా విభాగం ఆర్గనైజింగ్ సెక్రెటరీ విజయకుమారి, సత్యనారాయణ, ఓబా, సాధిక్, ఉమ, వాసాల వెంకటేశ్వర్లు, గ్రేడ్ టూ కార్యదర్శి బి.బజారు, సెక్యూరిటీ గార్డులు రెడ్డిబోయిన కన్నయ్య, భూక్యా నాగేశ్వరరావు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు కొమ్మినేని వెంకటేశ్వర్లు, టీఎన్జీఓస్ ట్రెజరర్ హిమాయత్ హుస్సేన్, కల్లూరు యూనిట్ అధ్యక్షులు వజీరుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

**మార్కెట్ కమిటీలే వేతనాలు చెల్లించాలి..సారిక రాము**

రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ మార్కెట్లలో పనిచేస్తున్న 1,200 మంది సెక్యూరిటీ గార్డులకు థర్డ్ పార్టీ ఏజెన్సీల ద్వారా కాకుండా నేరుగా వ్యవసాయ మార్కెట్ కమిటీల నుండి వేతనాలు చెల్లించాలని మార్కెట్ కమిటీ సెక్యూరిటీ గార్డ్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సారిక రాము డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీకి ఎన్నికైన నాయకులకు గురువారం రాత్రి జరిగిన సన్మాన కార్యక్రమంలో సారిక రాము మాట్లాడుతూ.. ప్రస్తుతం సెక్యూరిటీ గార్డులకు వేతనాలు అందిస్తున్న ఏజెన్సీలను రద్దు చేసి సెక్యూరిటీ గార్డులను పర్మినెంట్ చేయాలని, డిమాండ్ చేశారు. మార్కెట్ల ద్వారానే ఈపిఎఫ్, ఈఎస్ఐ చెల్లించాలని, కార్మికశాఖ విడుదల చేసిన జీఓ నెం.21ని గెజిట్ చేసి సెక్యూరిటీ గార్డులకు కనీస వేతనాలు అమలు చేయాలని రాము కోరారు.

**రాష్ట్ర కమిటీలో ఖమ్మంకు అగ్రభాగం...**

తెలంగాణ మార్కెట్ సెక్యూరిటీ గార్డ్స్ అసోసియేషన్(సీఐటీయూ) రాష్ట్ర నూతన కమిటీలో ఖమ్మం ఉమ్మడి జిల్లాకు అధిక ప్రాధాన్యం లభించింది. రాష్ట్ర కమిటీ గౌరవాధ్యక్షులు వంగూరు రాములు (సిఐటియు రాష్ట్ర కేంద్రం), అధ్యక్షులు తుమ్మల సాంబయ్య (వరంగల్), వర్కింగ్ ప్రెసిడెంట్ సారిక రాము (ఖమ్మం), ఉపాధ్యక్షులుగా గొంగిడి లక్ష్మణ్ (సిద్ధిపేట), ఐలీ సదయ్య (భూపాలపల్లి), పి. వెంకన్న (మంచిర్యాల), బి. వెంకట నారాయణ (మహబూబాబాద్), ఎండి. ముస్తాక్ (ఖమ్మం), ప్రధాన కార్యదర్శి యాటల సోమన్న (సిఐటియు రాష్ట్ర కేంద్రం), సహాయ కార్యదర్శులుగా పి. రాము (మహబూబాబాద్), ఎస్. కుమార్ (ములుగు), సుదారపు రమేష్ (భద్రాద్రి కొత్తగూడెం), మహేందర్ రెడ్డి (సిరిసిల్లా), ఎండి. సాయబ్ హుస్సేన్ (ఆదిలాబాద్), వై. రామాంజయ్య (మహబూబాబాద్), ఏడుకొండలు (ఖమ్మం), కోశాధికారిగా జె. జనార్ధన్ (మహబూబాబాద్), కార్యవర్గ సభ్యులుగా ఉపేందర్ (సిద్ధిపేట), ఎండి. యాకూబ్ అలీ (వరంగల్), బి. వెంకటేష్ (జనగామ), నాగేశ్వరరావు (భద్రాద్రి కొత్తగూడెం), పాండు (ఖమ్మం), ముత్తయ్య (మహబూబాబాద్), చంటన్న (ఆదిలాబాద్), ఆర్. మల్లయ్య (మహబూబాబాద్)లను ఏకగ్రీవంగా మహాసభ ఎన్నుకుంది.





